# మానవత్వమే మతం

పల్లవి : మనిషంటే మతము కాదు సోదరా

మతమంటే సమ్మతమే తెలుసుకోరా సోదరా ..మనిషంటే..

చరణం: ఏ మతము నీదైనా - నువ్వు పీల్చే గాలి ఒకటే

నువ్వు పీల్చే గాలి ఒకటే

ఏ మతము నీదైనా - నువ్వు త్రాగే నీరొక్కటే

నువ్వు త్రాగే నీరొక్కటే ..ఏ మతము..

గాలి నీటికి ఉందా మతము అనే భావన ..2..

ఉంటే మరి ఎందరు ఉంటారో ఈ భువిన ..ఉంటే..

..మనిషంటే..

చరణం: ఏ మతము నీదైనా - నువ్వు నడిచే నేల ఒకటే

నువ్వు నడిచే నేల ఒకటే

ఏ మతము నీదైనా - నువ్వు పోతే చోటొకటే

నువ్వు పోతే చోటొకటే ..ఏ మతము..

బ్రతుకు చావుకు ఉందా మతము అనే భావన ..2..

ఉంటే మరి ఎందరు ఉంటారో ఈ భువిన ..ఉంటే..

..మనిషంటే..

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

చరణం: మతమంటే సమ్మతమే సోదరా

మానవత్వమే మిన్నని తెలుసుకోరా సోదరా

చరణం: మతమంటే సమ్మతమే సోదరా

మనిషి మనిషిలో మమతను పెంచుకోరా సోదరా

చరణం: మతమంటే సమ్మతమే సోదరా

ప్రపంచాన సమతను సాధించి నువ్వు చూపరా

చరణం: మతమంటే సమ్మతమే సోదరా

మత సహనం మన ప్రగతికి బాటరా

చరణం: మత సహనం మన ప్రగతికి బాటరా

మానవత్వమే మతమని చాటి నువ్వు చెప్పరా

మానవత్వమే మతమని చాటి నువ్వు చెప్పరా

మానవత్వమే మతమని చాటి నువ్వు చెప్పరా

మానవత్వమే మతమని చాటి నువ్వు చెప్పరా

మానవత్వమే మతమని చాటి నువ్వు చెప్పరా

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com